## జూడో లో గోల్డ్ మెడల్ సాధించిన

# విద్యార్థులకు అశ్విని ఆసుపత్రి యాజమాన్యం ఆర్థిక సహాయం






**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట ప్రతినిధి డిసెంబరు 31:** అదిలాబాద్ జిల్లా స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థులు హైదరాబాద్ లోని జూడో క్రీడలో గోల్డ్ మెడల్ సాధించడం తో విద్యార్థులకు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని అశ్విని హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ జి. సత్యనారాయణ స్వామి ఆర్థిక సహాయం అందించారు. గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థినులు దిరావత్ సునీత,సపవతి రమ్య , రమావత్ చాందిని, మచ్చ ఉషశ్విని ,దేవుళ్ళ ఝాన్సీ లను సన్మానించి ఒక్కో విద్యార్థినికి 2 వేల రూపాయల వంతున ప్రోత్సాహకంగా ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ సత్యనారాయణ స్వామి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల కళలను నెరవేస్తూ ఉన్నత శిఖరాలకు ఎదిగేలా కృషి చేయాలని తెలిపారు. క్రీడలో గోల్డ్ మెడల్ సాధిస్తున్న విద్యార్థులను కూడా తల్లిదండ్రులు మరింతగా ప్రోత్సహించాలని కోరారు. క్రీడలతో విద్యార్థుల శారీరక ఆరోగ్యం తో పాటు మానసిక పరిపక్వత పెంపొందుతుంది అని అన్నారు. ప్రతి విద్యార్థి చెడు అలవాట్లకు దూరం ఉంటూ శ్రద్ధతో విద్యాభ్యాసం చేసి డాక్టర్లు, ఇంజనీర్లు గా నే కాకుండా విద్యార్థులకు నచ్చిన ఉద్యోగాలు సాధించాని కోరారు.

# మాట తప్పని మడమ తిప్పని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం




సీఎం చిత్రపటానికి రైతులు పాలాభిషేకం

**షణ్ముఖ వెలుగు కమలా పూర్ ప్రతినిధి డిసెంబర్ 31:** హనుమకొండ జిల్లా కమలా పూర్ మండల పంగిడిపల్లి గ్రామంలో ప్రభుత్వం చేసిన రైతు రుణ మాఫీ ఎనుభై శాతం రైతులకు లబ్ధి చేకూరిందని, రెండు రోజుల క్రితం కొంత మంది రైతులు చేసిన కార్యక్రమం ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించేలా ఉందని అన్నారు. వారు చేసిన ఆరోపణలో వాస్తవం లేదని రెండు లక్షలకు పైన ఉన్న రైతులకు రుణ మాఫీ ఇంకా కాలేదని అందులో ఉన్న వారు వాళ్లే నని చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధికి ఇన్చార్జి ప్రణవ్ బాబు బాటలు వేస్తూ ప్రజల్లో ఎల్లవేళలా ఉంటున్నాడని, ప్రతి పథకం ప్రజలకు అందేలా చూస్తామన్నారు. రైతులు ఆందోళన చెందవద్దని, ఇతర పార్టీల మాటలు నమ్మవద్దన్నారు.అనంతరం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి, రైతులు పాలాభిషేకం నిర్వహించారు. మీడియా సమావేశం కు వచ్చిన ఓ రైతు మన దగ్గర ఎక్కడ ఎనభై శాతం రైతు రుణ మాఫీ అయిందో చూపాలని, చూపిస్తే ముక్కు నేలకు రాస్తామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు తిప్పారపు యుగేందర్, ఓబిసి రాష్ట్ర కార్యదర్శి బాలపురి కనకరత్నం సాంబయ్య, రాజు చిన్న బాబు శ్రీను, ఆదిరెడ్డి నరసయ్య లింగా రావు లింగమూర్తి, రైతులు పాల్గొన్నారు.

## అహ్లాదానికి నెలవుగా పార్కుల సుందరీకరణ-జెడ్ సి ఉపేందర్ రెడ్డి



**షణ్ముఖ వెలుగు శేరిలింగంపల్లి ప్రతినిధి డిసెంబర్ 31:** ఐటీ పరిశ్రమలు అధికంగా ఉన్న శేరిలింగంపల్లి జోన్ లో మాల్స్ హాల్స్ కు ప్రత్యామ్నాయంగా ఆహ్లాదాన్ని అందించేలా పార్కులను తీర్చిదిద్దుతున్నట్లు శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే థీమ్ పార్కులను అధ్భుతంగా తీర్చిదిద్దినట్లు స్పష్టం చేసారు. జోన్ పరిధిలో జడ్సీ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా మాదాపూర్ లోని కావూరి హిల్స్ పార్కును అధికారులతో కలిసి సందర్శించారు. అనంతరం జడ్సీ ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ అధ్భుతమైన థీమ్ లతో రూపొందించిన పార్కులు జోన్ కే ప్రత్యేకంగా నిలుస్తున్నాయని, వాటి స్ఫూర్తితోనే కాలనీలలోని పార్కులను పూర్తి స్తాయిలో సుందరీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. వాకింగ్ ట్రాక్ చిన్నారులకు ఆట పరికరాలు, పచ్చదనం, ప్రహరీ గోడలపై అందమైన వ్యాయామానికి స్ఫూర్తినిచ్చే చిత్రాల పేయింటింగ్ చేపడుతున్నామన్నారు. కాలనీలలోని ప్రతి పార్కును సుందరంగా తీర్చిదిద్దటం ద్వారా ఉదయం సాయంత్రం వేళలో కాలనీ వాసులు ఆహ్లాదం కోసం సేద తీరేలా అందుబాటులోకి తీసుకువస్తామని జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి తెలిపారు. కావూరి హిల్స్ పార్కు లో మరమ్మతు పనుల్లో వేగం పెంచాలని, కాలనీలో ఎస్బీఐ బ్యాంకు సమీపంలో అదనంగా పార్కు అభివృద్ధి కోసం అంచనాలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పుడున్న వాటికి తోడు అదనంగా ఏర్పాటుకు అవకాశం ఉన్న చోట తప్పకుండా వాటిని తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. కాలనీ సంఘాలు సైతం పార్కుల పరిశుభ్రతపై దృష్టి కేంద్రీకరించాలని, పరిసరాలు దుర్వినియోగం కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీ మోహన్ రెడ్డి ఈ ఈ కేవీఎస్ఎన్ రాజు నాగిరెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మరిపెడ లో సాంఘిక శాస్త్ర

# మండల స్థాయి ప్రతిభా పోటీలు



**షణ్ముఖ వెలుగు మరిపెడ ప్రతినిధి డిసెంబరు 31:** సాంఘిక శాస్త్ర ఫోరమ్ మరిపెడ మండల శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి ప్రతిభా పాటవ పరీక్ష మరిపెడ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి కన్వీనర్ గా దోమకొండ శ్రీశైలం, ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖాధికారి గాదె అనితా దేవి మండలంలోని వివిధ పాఠశాలల నుండి సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ పోటీ పరీక్షలో ప్రధమ స్థానం, జి. సాయి, మోడల్ స్కూల్ మరిపెడ కు, ద్వితీయ స్థానం ఎస్. దామోదర్ జి ప సెపా మరిపెడ కు ఇంగ్లీష్ మీడియంలో తెలుగు మీడియంలో మొదటి స్థానం జిపసెపా వీరారం, జి. శ్రీకాంత్ ద్వితీయ స్థానం జి. రిషిత కె. జిబివి మరిపెడ సాధించాయి . ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ విద్యార్థుల మధ్య పోటీ సర్వ సాధారణం అని ఎవరు కుడా నిరుత్సాహ పడరాదని అన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వే సరళిని

# పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్




**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి డిసెంబర్ 31:** మల్లాపూర్ మండలంలోని రేగుంట గ్రామంలో మంగళవారం పలు వార్డుల్లో ఇళ్లులేని నిరుపేదలు సమర్పించిన దరఖాస్తుల ఆధారంగా సర్వే సిబ్బంది చేస్తున్న ఇంటింటి సర్వేను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తనిఖీ చేశారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు. యాప్ ద్వారా సర్వే చేపట్టాలని ఇందిరమ్మ పథకం కింద పూర్తి స్థాయి అర్హత గల నిరుపేద కుటుంబాలను గుర్తించి మంజూరు చేయాలని అన్నారు. అనంతరం లబ్ధిదారుల యొక్క వివరాలను యాప్ ద్వారా పొందుపరుస్తున్న వివరాల నమోదు ప్రక్రియను స్వయంగా పరిశీలించి వారి వివరాలను నమోదు చేయించి త్వరితగతిన సర్వేను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట ఆర్డీవో శ్రీనివాస్ తహసిల్దార్ ఎంపీడీవో సంబంధిత అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నిర్మల మహేందర్



**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి డిసెంబరు 31:** ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు కార్మికులకు విద్యార్థులకు యువతకు ప్రభుత్వ ఉద్యోగులకు 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఉప్పల్ నియోజకవర్గ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ నిర్మల మహేందర్, ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అందరి కుటుంబాల్లో సంతోషాలు విరజిల్లాలని కోరుకుంటూ గతంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దుకుంటూ భవిష్యత్తులో అన్ని రంగాల్లో ఆర్థికంగా సామాజికంగా ప్రజలందరూ ఎదగాలని ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు బంధు మిత్రులకు శ్రేయోభిలాషులకు 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు

## మృతుని కుటుంబానికి బియ్యం వితరణ




**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట ప్రతినిధి డిసెంబరు 31:** కుటుంబాన్ని పోషించే భర్త అనారోగ్యంతో మృతి చెందగా ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితికి చలించిన అమ్మ ఫౌండేషన్ ఛైర్మెన్, బి ఆర్ ఎస్ పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ ఆకుల మురళీ మోహన్ గౌడ్ మృతుని భార్య రేణుక కు 50 కిలోల బియ్యం వితరణ చేసి తన ఔదార్యాన్ని చాటుకున్నాడు.

వివరాల్లోకి వెళితే...ఎల్లారెడ్డి పేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామంలోని శాతవాహన కాలానికి చెందినపుట్టి కాశయ్య కొద్ది రోజుల క్రితం అనారోగ్యం తో మరణించాడు. భార్య పుట్టి రేణుక ఇద్దరు పిల్లలను పోషించుకొనుటకు ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నీ తెలుసుకుని 50 కిలోల సన్నబియ్యం వితరణ చేశారు. ఆ కుటుంబానికి ఆపదలో ఆదుకునేందుకు నేనున్నానని ధైర్యం కల్పించి భరోసా ఇచ్చాడు. ఈ కార్యక్రమంలో ఆకుల ప్రవీణ్ గౌడ్, పాటి దేవయ్య, చీకట్ల సతీష్, గడ్డ మీది సాయి చంద్, పాశం రామకృష్ణ, బడే దేవేందర్ పాశం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన బిఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు భీమా చెక్కుల పంపిణీ





**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట ప్రతినిధి డిసెంబరు 31:** ఎల్లారెడ్డి పేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన ఊరడి మహేష్ రోడ్డు ప్రమాదంలో మరణించగా మృతుని కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ప్రమాద బీమా ఇన్సూరెన్స్ 2 లక్షల రూపాయల చెక్కును మహేష్ భార్య లావణ్య బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య అందచేశారు. అలాగే సింగారం గ్రామానికి చెందిన ముత్యాల బాల కిషన్ విద్యుత్తు ఘాతం తో మరణించగా మృతుని కుటుంబానికి 2 లక్షల ప్రమాద భీమా చెక్కు ను బిఆర్ఎస్ నాయకులు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి చీటీ లక్ష్మణరావు, ప్యాక్స్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొండ రమేష్ గౌడ్ అందె సుభాష్, గుళ్ళపల్లి నరసింహారెడ్డి మాజీ ఎంపిటిసి ల్యాగల శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాశం దేవరెడ్డి, కొండ ఆంజనేయులు, జబ్బార్ పిల్లి కిషన్, నమిలి కొండ శ్రీనివాస్ ,పెంజర్ల దేవయ్య, ఆకుల మురళీమోహన్, ఎలగందుల నరసింహులు, సీత్యా నాయక్ ,అందె సురేష్, మనోహర్, సద్దాం, మంగోలి నర్సా గౌడ్,షేక్ ఉస్మాన్, సింగారం దేవరాజు, గణగోని దేవరాజు,గొల్లపల్లి సురేష్,పాక ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి గ్రామ శివారులో ఆటో బోల్తా బండి అనీల్ కు తీవ్ర గాయాలు



**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట ప్రతినిధి డిసెంబరు 31:** ఎల్లారెడ్డి పేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామ శివారులో ఆటో బోల్తా పడటంతో గొల్లపల్లి గ్రామానికి చెందిన బండి అనిల్ (30) ఆటో నడుపుకుంటూ గొల్లపల్లి ఎల్లారెడ్డి పేట ప్రధాన రహదారి లోని రెడ్డి రెస్టారెంట్ వద్ద డివైడర్ కు ఢీ కొట్టాడు. ప్రమాదంలో అనిల్ తలకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు అంబులెన్స్ లో ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఆలేరులో రిటైర్డ్ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ




**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి డిసెంబర్ 31:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆలేరు యూనిట్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ డైరీ లను మంగళవారం ఆవిష్కరించారు. ఆలేరు ఎస్టిఓ కట్ట శ్రీనివాస్ చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం డైరీని ఆవిష్కరించారు . ఈ కార్యక్రమంలో ఆలేరు యూనిట్ అధ్యక్షులు చింతకింది మల్లయ్య ప్రధాన కార్యదర్శి పరిగెల రాములు కోశాధికారి వంగపల్లి మల్లేశం జిల్లా ఉపాధ్యక్షులు మొగుళ్ల నరసింహారెడ్డి కార్యవర్గ సభ్యులు సంఘ సభ్యులు వల్లాల మధుసూదన్ తోట మల్లయ్య చిలుక రామనరసయ్య పటేల్ సుధాకర్ రెడ్డి ఆరుట్ల మహేందర్ రెడ్డి గుండు జగన్మోహన్ మహమ్మద్ అలీముద్దీన్ అయిలి సత్తయ్య మొరిగాడి బాల నర్సయ్య గాదె రాజిరెడ్డి అన్ రెడ్డి తిరుపతిరెడ్డి మహమ్మద్ సందాని లక్ష్మీనారాయణ క్రిస్టఫర్ కార్యాలయ సిబ్బంది బత్తిని శ్రీనివాస్ గురునాథ స్వామి సత్యం సర్వేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

